## విధుల్లో చేరని గిర్దావర్..ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

**చౌటకూరు, మే 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన చౌటకూరులోని రెవిన్యూ కార్యాలయంలో గిర్దావర్ లేకపోవడంతో మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొండాపూర్ మండలం గిర్దావర్ మల్లంరాజును ఇటీవల డిప్యూటేషన్‌పై ఇటీవలవరకు మండలంలో విధులు నిర్వహించారు. కొండాపూర్ మండలం భూభారతి పైలెట్‌ప్రాజెక్టు కింద ఎంపికకావడంతో మల్లంరాజు డిప్యూటేషన్‌ను ఉన్నతాధి కారులు రద్దుచేయడంతో మండలంలో గిర్దావార్ పనులుచేసేవారు లేక మండల ప్రజలు పడరానిపాట్లు పడుతుండటంతో గుమ్మడిదల రెవిన్యూ కార్యాలయంలో గిర్దావర్ 2గా విధులు నిర్వహిస్తున్న కెటి పవన్‌కుమార్‌ను మండలానికి డిప్యూటేషన్‌పై నియమిస్తూ ఈనెల 3న జిల్లా అదనపుకలెక్టర్ డి.మాధురి ఉత్తర్వులు జారీచేశారు. డిప్యూటేషన్ ఉత్తర్వులు ఇచ్చి వారంరోజులు గడుస్తున్నా పవన్‌కుమార్ ఇంత వరకు విధుల్లో చేరలేదు. పనులుకొరకు మండలంలోని గ్రామాలనుంచి ప్రజలు రెవిన్యూ కార్యాలయానికి చేరు కుని గిర్దావర్‌లేరనితెలిసి ఉసూరుమంటూ వచ్చినదారిలోనే తిరిగివెళ్లిపోతున్నారు. అధికారులుస్పందించి గిర్దావర్ విధుల్లోచేరేట్లు చర్యలుతీసుకోవాలని మండలప్రజలు వినతిచేస్తున్నారు.

## భద్రకాళీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

**టేక్మాల్, మే 12, ప్రభాతవార్త:**

ఈనెల 13వ తేదీనుండి 20వ తేదీవరకు టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామ శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు జరుపనున్నట్లు ఆయలకమిటీ చైర్మెన్ ఉప్పు బస్వరాజ్‌పాటిల్ తెలిపారు. 13 తేదీ మంగళవారం అగ్నిగుండాలు, 14వ తేదీ బుధవారం శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వాముల కళ్యాణోత్సవం, 15వ తేదీన గ్రామదేవతలకు బోనాలు, 16వ తేదీన బండ్లు, 17వ తేదీన కుస్తీపోటీలు, 18వ తేదీన రథోత్సవం, 19వ తేదీన లంకాదహనం, 20వ తేదీన పాచిబండ్లు తిరుగుట మొదలైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిపోయే భక్తులకు అన్ని సౌకర్యాలను సమకుర్చినట్లు చెప్పారు. భక్తులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతర మహోత్సవాలల్లోన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల బందోబస్తు ఉంటుందన్నారు.

## హుస్నాబాద్ నూతన ఎసిపిగా సదానందం

**-మంత్రి, కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏసిపి**

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన నూతన ఏసిపి, పోలీస్ సిబ్బంది

**హుస్నాబాద్ టౌన్/హుస్నాబాద్ రూరల్, మే 12, ప్రభాతవార్త:**

హుస్నాబాద్ నూతన ఏసిపిగా ఎస్.సదానందం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను క్యాంపు కార్యాయంలో, పోలీస్ కమిషనర్ అనురాధను సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వేరువేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. అంతకుముందు ఏసిపి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఇక్కడినుండి బదిలీపై వెళ్లిన వాసాల సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఏసిపితో కమిషనర్ అనురాధ మాట్లాడుతూ గంజాయి, మత్తుపదార్థాలపై ప్రత్యేకనిఘా ఏర్పాటు చేయాలని,డివిజన్‌పరిధిలో ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నిమిత్తం ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని వివరించారు. హుస్నాబాద్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన సదానందం 1996బ్యాచ్ ఎస్ఐగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిఐగా వరంగల్ పిటిసి, ఉట్నూర్, ఆదిలాబాద్‌జిల్లాలలో పనిచేసి ఏసిపిగా పదోన్నతి పొంది కరీంనగర్ ఇంటలిజెన్స్‌లో పనిచేసి హుస్నాబాద్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించారు.

## అక్రమనిర్మాణాలను తొలగించడం నిరంతర ప్రక్రియ

**-అమీన్‌పూర్ తహసీల్దార్ వెంకటస్వామి**

జెసిబి సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, మే 12, ప్రభాతవార్త:**

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 993,994 సర్వేనంబర్ అక్రమ నిర్మాణాలను మున్సిపల్ సిబ్బంది సహకారంతో అమీన్‌పూర్ తహసీల్దార్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కూల్చివేతలు చేప ట్టారు. సోమవారం ప్రభుత్వభూమిలో అక్రమంగా నిర్మించిన 3ఇళ్లను, 5బేస్మెంట్లను రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను గుర్తించి కూల్చివేయడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వభూముల్లో అక్రమ నిర్మాణాలను చేపడితే చట్టపరమైనచర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వభూముల్లో నిర్మిం చిన నిర్మాణాలను తొలగించడం నిరంతరప్రక్రియ అని చెప్పుకొచ్చారు. పౌరులు అక్రమ నిర్మాణా లను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి అక్రమనిర్మాణాలని తేలితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూల్చివేతల్లో ఆర్.ఐ రఘునాథరెడ్డి, రెవిన్యూ, మున్సిపల్ సిబ్బంది తదదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్థూపం నిర్మాణానికి స్థల పరిశీలన

అమరుల స్థూపం స్థలం పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**సంగారెడ్డి బ్యూరో, మే 12, ప్రభాతవార్త:**

అమరవీరుల స్థూపం నిర్మాణం కొరకు జిల్లాకేంద్రంలో స్థలపరిశీలన చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలో తెలంగాణకోసం ప్రాణాలర్పించిన అమర వీరుల స్థూపం నిర్మాణం కొరకు, టీచర్స్‌కాలనీ 145 సర్వేనెంబర్ , హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ 77 సర్వేనెంబర్ గల ప్రభుత్వస్థలాలను, హవేలీఘన్పూర్ తహసీల్దార్ సింధూ రేణుక, మెదక్ డిప్యూటీ తహసీల్దార్ మహేందర్, ఆర్ఐ లక్ష్మణ్ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణకోసం జరిగిన పోరాటంలో ప్రాణాలను అర్పించిన అమరవీరుల జ్ఞాపకార్థం వారిని నిత్యం స్మరించుకునేందుకు వీలుగా మెదక్ జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 145 సర్వేనెంబర్ టీచర్స్‌కాలనీ ఏరియాలోగల ప్రభుత్వస్థలానికి సంబంధించి పంచాయతీరాజ్‌శాఖద్వారా ప్రతిపాద నలు సిద్ధంచేసి అందజేయాలని కలెక్టర్ ఈసందర్భంగా ఆదేశించారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో అలసత్వం ప్రదర్శించవద్దు

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, మే 12, ప్రభాతవార్త:**

బల్దియా పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి పరిధిలోని రామచంద్రాపురం, భారతినగర్, పటాన్ చెరు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు డివిజన్ల పరిధిలో శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న పనులపై అధికారులు రోజు వారి తనిఖీలు చేపట్టాలన్నారు. నిధులకు సంబంధించిన ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అభివృద్ధి పనులు నిర్లక్ష్యం వహి స్తే ఇబ్బందులు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా సర్కిల్ 22 ఈఈ సురేష్, డిఈలు నరేందర్, దేవేందర్, ఏఈలు శివ కుమార్, దివ్య తేజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, మే 12, ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి సమస్యలు త్వరిత గతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులకు సూచిం చారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలనుంచి వినతులు స్వీక రించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అధికారులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా భూసమస్యలు 23, పించన్లు 4, ఇంది రమ్మ ఇళ్లు 9, ఉపాధి ఉద్యోగాల కోసం 1 ఇతర సమస్యలు 37 కలిపి మొత్తం 74 అర్జీలు వచ్చా యన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ అదనపుకలెక్టర్ భుజంగ రావు, జడ్పి సిఈఓ ఎల్లయ్యతోపాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

**భవితకేంద్రాలకు మౌలిక వసతులు..**

దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వలభవిష్యత్తుగా భవిత కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మెదక్‌జిల్లాకేంద్రం లో ధ్యాన్‌చంద్ చౌరస్తా దగ్గర ఉన్న ఎంఈఓ కార్యాలయం దగ్గర ఉన్న భవిత కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, అకాడమిక్ మాని టరింగ్ అధికారి సుదర్శన్‌మూర్తితో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా భవిత కేంద్రం వెలుపల బయట కలియ తిరిగి కేంద్ర నిర్వహణ తీరు దివ్యాంగ పిల్లలకు అందుతున్న సేవలు నిర్వాహకులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ భవిత సెంటర్లో ప్రతి సోమవారం నరాల బలహీనత కల దివ్యాంగులకు ఫిజియోథెరపీ చికిత్స అందిస్తున్నామని, దివ్యాంగ పిల్లలకు అర్థమయ్యేరీతిలో విద్యాబోధన, అందిస్తున్నా మని, భవిత కేంద్రం ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్ కలెక్టర్‌కు వివరించారు.

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 భవిత కేంద్రాలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశా లల్లోకూడా భవితవిభాగాలు ఉన్నాయని వీటన్నిటి సుందరీకరణకు మౌలిక వసతుల కల్పనకు ప్రతి పాదనలు సిద్ధంచేసి అందించినట్లయితే త్వరిత గతిన వసతులు కల్పించి దివ్యాంగ విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## అమ్మవారి ఆశీర్వాదం ప్రజలపై ఉండాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్**

అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్ ,మే 12 , ప్రభాతవార్త**

శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఆశీర్వాదం హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్రప్రజలపై ఉండాలని రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం పట్టణం లోని ఎల్లమ్మ జమదగ్ని మహాముని కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ నేటినుండి వైష్ణవి పౌర్ణమి, ఎల్లమ్మ బోనాలు ప్రారంభమయ్యాయని మళ్లీ వచ్చే పౌర్ణమి వరకు ఈ ఉత్సవాలలో లక్షలాదిమంది పాల్గొంటారన్నారు. వచ్చే భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నిరకాల ఏర్పాటు పూర్తి చేశామన్నారు. కాకతీయుల, సర్వాయి పాపన్నగౌడ్‌ల నుండి ఈదేవాలయానికి గొప్పచరిత్ర ఉందన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఈప్రాంత ప్రజలపై ఉండాలని వేడుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, సీనియర్ నాయకులు కర్ణకంటి మంజూలరెడ్డి, చిత్తారి రవిందర్, అక్కు శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

**-జిల్లా కలెక్టర్ మనుచౌదరి**

**సిద్దిపేట, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్‌న మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీ లన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో పెడితే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డిఆర్వో నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

## ప్రజాసమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

**-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 12, ప్రభాతవార్త:**

ప్రజాసమస్యల పరిష్కారవేదిక ప్రజావాణి అని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశమందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజలనుండి విన తులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 73 దరఖాస్తులువచ్చాయని వినతులను సంబంధితశాఖ అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్క రించాలని ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

**బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి..**

అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అనుసరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపుకలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు రెవిన్యూ అధికారులు, తది తరులు పాల్గొన్నారు.

**ఏళ్లనాటి భూసమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్..**

హత్నూరమండలం గుండ్లమచ్చనూర్ గ్రామానికిచెందిన బేగరి శివయ్యకు సర్వేనెంబర్ 267/అ లో13 గుంటల పట్టాభూమి ఉంది. అయితే 2018 నుంచి ధరణిలో భూవివరాలు పరిశీ లిస్తే ఆభూమి ధరణి సాంకేతిక నిషేధిత జాబితాలో ఉంది. గతమాసంలో ప్రజావాణిలోస్వైతం ఫిర్యాదుచేశాడు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేకత చొరవ చూపుడంతో ఆసమస్యను వెంటనే పరిష్కరించారు. ప్రజావాణి కార్య క్రమంలోనే రైతుచేత వేలిముద్ర వేయించి రైతు పట్టా భూమి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి రైతుకు అందజేశారు.

## ఉత్తీర్ణత శాతం పెంచేలా పని చేయాలి

**-జిల్లా అదనపుకలెక్టర్ గరిమాఅగర్వాల్**

**సిద్దిపేట, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలోని అన్నిప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మెరుగైన ఉత్తీర్ణతాశాతం పెంచేలా పనిచేయాలని జిల్లా అద నపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల ప్రిన్సిపల్స్‌తో ఇంటర్మీడయట్ పరీక్ష ఫలితాలలో ఆయా కళాశాలలవారీగా సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్య లపై ప్రిన్సిపల్‌తో ఆరాతీశారు. అనంతరం అమె మాట్లా డుతూ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్స్ పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠినసబ్జెక్ట్‌పై ఎక్కువ ఫోకస్‌పెట్టి చదివించాలన్నారు. చేర్యాల, దుబ్బాక, మిరుదొడ్డి, కోహెడ మండలాల్లో గవర్నమెంట్ కాలేజీల్లో విద్యార్థులు ఎక్కువగా జాయిన్ అవుతున్నారని ఎక్కువ అడ్మిషన్స్ వచ్చే గ్రామాలను గుర్తించి బస్సుసౌకర్యం కల్పించడానికి ఆర్టీసి అధి కారులకు తెలియజేయాలన్నారు. ఆధ్యాపకులకు ఒకటార్గెట్ ఫిక్స్ చేయాలన్నారు. అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ అటెం డెన్స్ ఇంప్లిమెంట్ చేయబడుతుందన్నారు. గవర్నమెంట్ అన్ని సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అద్దె భవనాలలో అగ్నిమాపక యంత్రాలను ఉంచి ప్రతియేటా చెక్ చేయా లన్నారు. జగదేవాపూర్, మద్దూరు, ధూళిమిట్ట మండ లంలో ప్రీమెట్రిక్ బాలుర వసతిగృహాలు నూతనంగా ఎస్సీ హాస్టల్ ప్రారంభించామన్నారు. హాస్టల్‌లో విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఐఈవో రవీం దర్‌రెడ్డి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, డిబిసిడివో నాగరాజమ్మ, డిఎండబ్ల్యుఓ ఎస్‌కె అహ్మద్, డిఎస్సిడిఓ కవిత, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

## అక్రమ మట్టితవ్వకాలను అడ్డుకున్న అధికారులు

అసైన్డ్ భూమిలో అక్రమ మట్టితవ్వకాలను పరిశీలిస్తున్న అధికారులు

**నర్సాపూర్, మే 12, ప్రభాతవార్త:**

నర్సాపూర్ సమీపంలోని హన్మంతాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 134 ప్రభుత్వ అసైన్డ్‌భూమి నుండి కొందరు అక్రమంగా గోతులుతీసి మట్టి తరలి స్తున్నారన్న సమాచారం మేరకు సోమవారం మైనింగ్‌శాఖ, రెవెన్యూశాఖ అధి కారులు పరిశీలించారు. మైనింగ్‌శాఖ ఆర్ఐ లక్ష్మీనారాయణ, రెవెన్యూశాఖ ఆర్ఐ ఫైజల్ పోలీస్ సిబ్బందితోపాటు అసైన్డ్‌భూమిని పరిశీలించారు. ఈ భూమిలో పెద్దపెద్ద గోతులుతీసి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తర లిస్తున్నారని పేర్కొన్నారు. ఈమేరకు మట్టితీసిన గోతులను కొలతలు కొలి చారు. ఈభూమిలో మట్టితరలించడానికి ఉపయోగించిన జెసిబిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అధికారులు ఒక నివేదికను తయారు చేయగా ఈనివేదికను ఉన్నతాధికారుల దృష్టికితీసుకెళ్లి తదుపరిచర్యలు తీసు కుంటామన్నారు. అంతేగాక ఎవరైనా అనుమతులులేకుండా ప్రభుత్వభూమిలో అక్రమంగా మట్టిని, రాళ్ళను తరలిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

**-5 బైకులు స్వాధీనం: ఎసిపి మధు**

వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి మధు

**సిద్దిపేట అర్బన్, మే 12, ప్రభాతవార్త:**

మోటారు సైకిళ్లను దొంగిలించిన నిందితుడిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎసిపి మధు తెలిపారు. ఎసిపి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన శనిగరం శ్రీకాంత్(30) అనే వ్యక్తి సిద్దిపేట పట్టణం, దుబ్బాక పరిసరప్రాంతాల్లో పార్కుచేసిన బైక్‌లను దొంగి లించడమే పనిగా పెట్టుకున్నాడని తెలిపారు. సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాలలో 5 బైక్‌లను దొంగించాడని తెలిపారు. సిద్దిపేట వన్‌టౌన్ సిఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీచేస్తుండగా నిందితుడు శ్రీకాంత్‌ను బైక్ పత్రాలు చూపించాలని ప్రశ్నించగా బైక్‌వదిలిపెట్టి పారిపోవడానికి ప్రయత్నించగా పట్టు కుని విచారించిన తరువాత బైకులు దొంగిలించినట్లు అంగీకరించాడని తెలిపారు. అతని ఇంటివద్ద దాచిపెట్టిన 5 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. నిందితుడిని పట్టుకున్న సిఐ వాసుదేవరావు, ఎస్ఐ నవత, పోలీసు సిబ్బంది భూమలింగం, శరత్‌బాబు, శేఖర్, రామకృష్ణలను ఎసిపి అభినందించి త్వరలో సిపి చేతుల మీదుగా రివార్డులు అందేలా కృషి చేస్తానని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలు మృతి

**-ఒకే గ్రామంలో ఇద్దరు ఉపాధి కూలీలు మృతి**

**దుబ్బాక, (అక్బర్‌పేట భూంపల్లి), మే 12, ప్రభాతవార్త:**

రోజుమాదిరిగానే ఉపాధిహామీ పనికోసం బ్యాగరి చంద్రవ్వ(49), గోప దేవవ్వ(56)లు కలసి గ్రామంచివరలో లెవలింగ్ చేయడానికి రామాయంపేట వైపుగా ప్రధాన రహదారి పక్క దారి నుండి నడుస్తూ వెళుతుండగా బెల్లంపల్లికి చెందిన కారు సిద్దిపేట నుండి మెదక్ వైపు వెళ్లే కారు అతివేగంగా ఉపాధి హామీ పనికి వెలుతున్న చంద్రవ్వ, దేవవ్వలను వెనుకనుండి ఢీకొట్టడంతో అక్క డిక్కడే మృతిచెందారు. బ్యాగరి చంద్రవ్వకు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు కలరు. భర్త 8నెలల క్రితం మృతిచెందగా నేడు చంద్రవ్వ మృతిచెందడంతో కుటుంబం అనాథగామారింది. రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారి మృత దేహాల వద్ద కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కొంతసేపు ధర్నా నిర్వహించారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరగాలని డిమాండ్‌చేశారు. రోడ్డుభద్రత లేక పోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకుని రోడ్డుభద్రతకు తగిన ఏర్పాట్లుచేసి ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈవిషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించడం కోసం ఏర్పాట్లు చేస్తామన్నారు. వీరి వెంట ఆర్డిఓ సదానందం, డిఆర్‌డిఏ పిడి జయదేవ్ ఆర్య, ఎంపిడివోలు భాస్కరశర్మ, జయపాల్‌రెడ్డి, ఎంపిఓ బాలజీ, ఎస్ఐ హరీష్, గంగరాజు, జీడిపల్లి రవి, చింతల కృష్ణ, మంద చంద్రసాగర్, పోతనక రాజయ్య, శేర్ల కైలాసం తదితరు లున్నారు. అలాగే రోడ్డు ప్రమదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు మద్దుల సోమేశ్వర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించి ఇరు కుటుంబాలకు రూ.20 వేల ఆర్థికసాయం అందించారు.

2వ వార్డు అర్జున్ నగర్ ఆదిజాంబవ సేవా మండల్ నూతన కార్యవర్గం

## దళితులు అంబేద్కర్ ఆలోచన విధానంలో పనిచేయాలి

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:** దళితులు అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ ఆలోచన విధానంలో పనిచేయాలని అది జాంబవ సేవా మండల్ నాయకుడు దళితరత్న అవార్డుగ్రహీత దర్గా రవికుమార్ అన్నారు. సోమవారం 2వ వార్డు రసూల్‌పురా అర్జున్‌నగర్‌లోని ఆది జాంబవ సేవా మండల్ సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అది జాంబవ సేవా మండల్ ప్రతినిధులు జె.యాదగిరి, డిసిఎం ముత్యాలు, ధర్మేందర్, పెద్దనాగరాజు, ఇటుక గోపి, జె.రాజు, పోతరాజు, శ్రీని వాస్, కె.విజయ్, మహేశ్, శ్రీశైలం, చిట్టీ, శ్రీహరి, నాగేశ్వర్, మేకల స్వామి, స్యామెల్, జగ్గారావ్, సూరి, కిష్టయ్య, జాను, ఎల్.కుమార్ పాల్గొన్నారు.

## శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి

జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:** మారేడ్‌పల్లి హిందూ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని కోరుతూ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ ఆదేశాల మేరకు సోమవారం మోండా డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నేత చిరబోయిన సంతోష్‌యాదవ్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మారేడ్‌పల్లి శ్మశానవాటికలో రోడ్లు, టాయిలెట్స్, మంచినీరు, బెంచీలు, రెస్టురూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:

బాసర సరస్వతీ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని వేడుకున్నట్లు ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అన్నారు. సోమవారం బాసరలోని శ్రీసరస్వతీ ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

## రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : ముప్పిడి గోపాల్

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముప్పిడి గోపాల్

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని బోయిన్‌పల్లి మార్కెట్ తొలి చైర్మన్, కాంగ్రెస్ నేత ముప్పిడి గోపాల్ ప్రశంసించారు. సోమవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు చిన్నంగి వెంకటేశ్‌ముదిరాజ్, నాయకులు మల్లేశ్‌ముదిరాజ్, దర్గా రవికుమార్, హన మంత్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

కార్పొరేటర్ కొంతం దీపిక

బాల బాలికలకు మెమోంటోలను అందజేస్తున్న కొంతం దీపిక

**కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లోనూ రాణించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, ఉత్తర మండలం అడిషనల్ డిసిపి అశోక్ అన్నారు. అస్రిత రేంబో సంస్థ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నాలాబజార్‌లో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అస్రిత డైరెక్టర్ నాగరాజు, కో-ఆర్డినేటర్ పర్వతాలు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ శైలజా, ప్రమోద, చైల్డ్ ప్రొటక్షన్ శ్రీనివాస్, బిజెపి నేత చీర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సామూహిక సీమంతాలు

**సంజీవరెడ్డి నగర్,మే 12 ప్రభాతవార్త:** వచ్చే సంవత్సరం నియోజకవర్గ స్థాయిలో సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం అమీర్‌పేట్ డివిజన్‌లోని డి.కె.రోడ్డు లోగల అదితి హోటల్‌లో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 120 మంది గర్భిణీలకు చీరలు, గాజులు, పసుపు, కుంకుమ, పూలు, మిఠాయిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృదినోత్సవం సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించడం పట్ల నిర్వాహకులు మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, రోజారెడ్డిలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరీ, నాగలక్ష్మి, పుష్పలత, స్వాతి, కావేరి, లలిత తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

# నాలా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**సంజీవరెడ్డినగర్, మే 12 ప్రభాతవార్త:** నాలా పనులకు ఉన్న అడ్డంకులను వెంటను తొలగించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమీర్‌పేట్‌లోని గాయిత్రి నగర్‌లో నాలా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హోదాలో రూ.1.50 కోట్లు మంజూరు చేయించారు. కాగా నిర్మాణాల పనులకు పలుఅవాంతరాలు ఏర్పడడంతో ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను పరిష్కరించారు. దీంతో పనులు ముగింపు దశకు చేరాయి. నిర్మాణ ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మంలు అడ్డంగా ఉండడంతో ఆ ప్రాంతంలో పనులు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు పూర్తైన తరువాత ఆక్రమణలు జరుగకుండా చూడాలని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓపెన్ నాలాలో పూర్తిస్థాయిలో పూడిక తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ నామ శేషుకుమారి, డిసి రజనీకాంత్, ఈఈ వెంకటేశ్వర్లు, వాటర్స్ వర్క్సు జిఎం హరిశంకర్, ఏఈ మౌనిక, టౌన్ ప్లానింగ్ ఏసిపి సయ్యదుద్దీన్, హార్టికల్చర్ అధికారి జోత్స్న, సీనియర్ నాయకులు అశోక్‌యాదవ్, దాడి ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్, గోపిలాల్ చౌహాన్, కూతురు నరిసింహ, బాబాగౌడ్, బలరామ్, జితేందర్ శుక్లా, హరిసింగ్ కాలనీ వాసులు వినోద్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గాయిత్రి నగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే తలసాని

చెస్ ఆడుతున్న పట్లోళ్ల ఇంద్రారెడ్డి

## చెస్‌లో సత్తా చాటిన సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మనవడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి సత్తాచాటాడు. గతవారం యూరప్ బాస్నియాలో జరిగిన ఇంటర్నేషనల్ రాపిడ్ చెస్ టోర్నమెంట్లో సిల్వర్ మెడల్ సాధించి 400 ఫిడే పాయింట్లను పెంచుకొని 1804 పాయింట్స్ తో ఫిడే రేటింగ్స్‌లో తన ప్రతిభను కనబరిచాడు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో ఫిడే రేటింగ్స్‌లో టాప్ స్థానాల్లో ఉన్న చెస్ క్రీడాకారులతో ఒకేసారి పదిమందితో చెస్ టోర్నమెంట్‌ను ఆడాడు. అంతేకాకుండా గ్రాండ్ మాస్టర్ మరియన్ పెట్రోవ్ తో కలిసి చెస్ ను ఆడుతూ గ్రాండ్ మాస్టర్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. కేవలం 5 నెలల్లో అత్యధిక పాయింట్లను తన రేటింగ్స్ ను పెంచుకొని సిల్వర్ మెడల్ సాధించడం సంతోషంగా ఉందని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు, చీఫ్ కోచ్ చైతన్యసురేష్ తెలిపారు. చెస్‌లో గ్రాండ్ మాస్టర్ అవ్వడమే లక్ష్యమని, ఏకాగ్ర చెస్ అకాడమీ, నా తల్లిదండ్రులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,విశాలి స్రవంతి, నానామ్మ సబితా ఇంద్రారెడ్డిల ప్రోత్సాహం మరువలేనిదని ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

## యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలి

**తార్నాక, మే 12 ప్రభాతవార్త :** ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలి విద్యా శాఖ కార్యదర్శి, కౌన్సిల్ చైర్మన్‌లకి సోమవారం టీజీడీఏ ఆధ్వర్యంలో ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులన్నింటి ఒకేసారి భర్తీ చేయాలని తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ (టీజీడీఏ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. 400 పోస్టులనే భర్తీ చేస్తామంటూ లీక్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.13 ఏళ్లు గా యూనివర్సిటీలో ప్రొఫెసర్స్ రిక్రూట్మెంట్ జరిగక పోవడం తో డిపార్ట్మెంట్స్ మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యేగితా రాణ, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి లకు టీజీడీఏ ప్రతినిధుల టీమ్ వినతి పత్రం సమర్పించింది. టీజీడీఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రమణరావు, అధ్యక్షులు డాక్టర్ పెద్దిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ బొల్లం తిరుపతి, ప్రతినిధులు డాక్టర్ రామ్ నర్సింహాగౌడ్, డాక్టర్ పనకంటి భాస్కర్ రావు, డాక్టర్ మహేందర్, డా. రామనాయుడు, డా..విజయ్ కుమార్,డా. రాజు.డా. కరుణాకర్ రెడ్డి, డా. రాజేష్,డా. నర్సింహారాజ్ తదితరులు యోగీతా రాణా, బాలకిష్టా రెడ్డిలకు పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలో 3వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 400 పోస్టులను భర్తీ చేస్తామంటూ వార్తలు రావడంపై అసహనం వ్యక్తం చేశారు ఇప్పటి కే 1000 పోస్టుల భర్తీకి జీవో నెంబర్ 21ని జారీ చేయడం అన్యాయమని టీజీడీఏ సభ్యులు వాపోయారు. ఇది అన్యాయం అన్న సభ్యులు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 3000 పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని సూచించారు. యూనివర్సిటీల్లో వెయ్యి పోస్టులనే భర్తీ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని చెప్పారు. ఒక్కో యూనివర్సిటీకి వంద పోస్టులు కూడా రావని అన్నారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ బాలకిష్టా రెడ్డి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఉన్నత విద్యామండలిచైర్మన్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న టీజీడీఏ నేతలు

గరికపాటి వెంకట్‌ను అన్నమయ్యతత్వ ప్రవచన సుధాకర బిరుదుతో సత్కరిస్తున్న వరప్రసాద్‌రెడ్డి, కిషోర్‌కుమార్, శివారెడ్డి, చంద్రశేఖర్

## కనులపండువగా అన్నమాచార్యుల జయంత్యుత్సవాలు

**రవీంద్రభారతి, మే 12 ప్రభాతవార్త :** శ్రీమాన్ అన్నమాచార్యులు పల్లవులు, చరణాల రచనలతో తెలుగు పాటలకు ప్రాణం పోశారని భారతీయ స్టేట్ బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ పి.కిషోర్‌కుమార్ అన్నారు. అన్నమాచార్యుల వారు రచించిన 32వేలపైగా రచించిన సంకీర్తనల్లో ప్రస్తుతం మనకందుబాటులోనున్న 13వేల పైచిలుకులో భక్తి, శృంగార సంకీర్తనలున్నాయని వివరించారు. గరికపాటి వెంకట్ వృత్తికి ప్రవృత్తిని సమన్వయం చేసుకుంటూ సాహితీ ప్రపంచంలో 4దశాబ్దాలుగా వ్యాఖ్యానం, రచనలు కొనసాగిస్తూ ఇప్పటికి 24 పుస్తకాలు రచించగా 22 అన్నమయ్యకు సంబంధించినవని తెలిపారు. అన్నమాచార్య కీర్తనలని తనజీవితంలో భాగంగా చేసుకొని పుస్తకాలు రచిస్తూ ఆనాటి తెలుగుకు వివరణాత్మకంగా అందులోని భక్తిజ్ఞాన వైరగ్యాలను సామాన్యులకు సైతం అర్థమయ్యేరీతిలో శ్రావ్యంగా అందిస్తున్న వెంకట్ గరికపాటిని అభినందిస్తూ నేడు ఆయనకిచ్చిన బిరుదు ఎంతో సబబుగా ఉందని శాంతాబయోటెక్నిక్స్ అధినేత డా. కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల 617వ జయంత్యుత్సవములు శ్రీరామ సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సహకారంతో రవీంద్రభారతి ప్రదాన మందిరంలో సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ గొర్తి నేతృత్వంలో కన్నులపండువగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఉత్సవంలో ముఖ్యఅతిథులుగా హాజరైన కె.ఐ.వరప్రసాదరెడ్డి, పి.కిషోర్ కుమార్, విశిష్ట అతిథులుగా రంగరాజన్, ఎం.వి.ఆర్.శాస్త్రి, గొర్తి చంద్రశేఖర్, కె.రామాచారి తదితరులతో కలిసి ఎస్‌బిఐ సహనిర్వహణాధికారి, ప్రముఖ సాహితీవేత్త, తాళ్ళపాక పదసాహిత్య విశ్లేషకులు, వ్యాఖ్యాన విశారద వెంకట్ గరికపాటి అన్నమయ్య విరచిత శ్రీరామ సంకీర్తనలకు వ్యాఖ్యానంతో రూపొందించిన శ్రీరామాభిరామం; రాజీవనేత్రాయ... రాఘవాయ... గ్రంథాలను ఆవిష్కరించి గరికపాటి వెంకట్‌ను ఘనంగా సత్కరించి అన్నమయ్యతత్వ ప్రవచన సుధాకర బిరుదు ప్రదానంచేసి శుభాకాంక్షలు తెలిపారు. సభకుముందు వెంకట్ గరికపాటి సమర్పణలో కె.రామాచారి పర్యవేక్షణలో వ్యాఖ్యాన సహితంగా 108మంది గాయనీ గాయకుల గాత్రగోష్ఠి అన్నమయ్య సంకీర్తన వైజయంతి(అష్టోత్తర శతగళార్చన)తో శ్రీవేంకటేశ్వరస్వామిని స్మరిస్తూ గోవింద గోవింద అన్నమాచార్య కీర్తనలతో మార్మోగి విచ్చేసిన అశేష ప్రేక్షకులను భక్తిపారవశ్యంలో ముంచెత్తి ఆధ్యాత్మిక మార్గంలో పయనింపజేశాయి.

## మల్లాపూర్‌లో భారీగా గంజాయి పట్టివేత.. ముగ్గురి అరెస్ట్

**ఉప్పల్, మే 12 ప్రభాతవార్త :** మండలపరిధిలోని మల్లాపూర్‌లో ఓ గోదాంలో నిల్వ ఉంచిన రూ.53లక్షల విలువైన గంజాయిని డిటిఎఫ్ అధికారులు, ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం ఎక్సైజ్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరత్, మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరిటెండెంట్ నవీన్‌కుమార్, ఎఈఎస్ ముకుందరెడ్డి, తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఉప్పల్ మండలం పరిధిలోని మల్లాపూర్ హెచ్‌సిఎల్ ప్రాంతంలోని ఓ గోదాంలో భారీగా గంజాయి నిల్వ ఉంచినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు గోదాంపై దాడి చేసి అందులో 2 కిలోల చొప్పున ఉన్న 56 ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఘటకేసర్‌కు చెందిన కట్ట వివేక్‌రెడ్డి, మేడిపల్లికి చెందిన దగ్గుమల్లి మధుకిరణ్‌లను పట్టుకున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అక్రమ రవాణాపై నిరంతరం దాడులు కొనసాగుతాయని వారు తెలిపారు. దాడులలో ఉప్పల్ ఎక్సైజ్ సిఐ బి.ఓంకార్, సిఐ భరత్‌భూషన్, ఎస్ఐ నరేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం చేసుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### మహంకాళి ఎసిపి సైదయ్య

**బేగంపేట మే 12, ప్రభాతవార్త :** అగ్నిప్రమాదాలపట్ల దుకాణాలు, షాపింగ్ మాల్స్ నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహంకాళి ఏసీపీ సైదయ్య అన్నారు. సోమవారం పీజీ రోడ్డులోని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం భవనంలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రత్తతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ, మార్కెట్, రాంగోపాల్‌పేట పోలీసుస్టేషన్‌పరిధిలోని వాణిజ్య కేంద్ర భవనాలు యజమానులు, నిర్వాహకులకు ప్రమాదాలు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో దుకాణాలు నిర్వహిస్తున్న వారు రాత్రి సమయాలలో ఏసీలు, విద్యుత్ సరఫరా నిలిపివేయాలని, ఈ విషయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ప్రతి దుకాణంలో ,కార్యాలయంలో తప్పని సరిగా అగ్నిప్రమాద నివారణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ఫైర్ ఎక్స్టింగ్విషర్ ఇతర పరికరాలు వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉండే విధంగా చూసుకోవాలని, వాటి గడువు తేదీ చెక్ చేసుకోవాలన్నారు. జరిగిన సమయంలో ఎలా బయట పడాలన్నది సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. సిలెండర్ల నుంచి మంటలు వచ్చిన సమయంలో వాటిని చాక చక్యంగా ఎలా ఆర్పివేయాలి. అగ్ని ప్రమాదం సంభవించిన భవనం నుంచి అత్యవసర పరిస్థితులలో ఉన్న వారిని ఎలా రక్షించాలి అన్న విషయాలను అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ,మోండా ఇన్స్పెక్టర్లు కె. పరుశురాం, రాంచందర్, రాంగోపాల్‌పేట డిఐ విక్రమ్ సింగ్, ఫైర్ ఆఫీసర్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న మహంకాళీ ఎసిపి సైదయ్య.

## గాంధీనగర్ డివిజన్‌లో మ్యాన్‌హోళ్ల మరమ్మతులు పూర్తి

**చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని ఎస్సార్టీ 198 సమీపంలో మ్యాన్‌హోళ్లకు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ సూచనల మేరకు సోమవారం అధికారులు చర్యలు చేపట్టడం ప్రారంభించారు. కార్పొరేటర్ సూచనల మేరకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, వాటర్ వర్క్ మేనేజర్ కృష్ణ మోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌లతో కలిసి యుద్ధప్రాతిపదికన నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపీ నాయకులు ఎం.ఉమేష్,ప్రశాంత్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా నగర సంకీర్తన

శోభారాజు ఆధ్వర్యంలో మహా నగర సంకీర్తన నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త:** అన్నమయ్య జయంతి సందర్భంగా సోమవారం పద్మశ్రీ డా. శోభారాజు ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం నుండి ట్యాంక్‌బండ్ మీద ఉన్న అన్నమయ్య విగ్రహం వరకు వేంకటేశ్వర స్వామి, అన్నమయ్య వారి అర్చా మూర్తులతో మహా నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాజు వారి శిష్యులు సంయుక్తంగా తొలుత "హరి యవతారమీతడు, బ్రహ్మమొక్కటే పర, వేడుకొందామా" అనే అన్నమయ్య సంకీర్తనలు భక్తి రంజకంగా ఆలపించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం స్వామివారికి అన్నమయ్య అష్టోత్తర శతనామావళి(పుష్పపూజ) అర్పించారు. అన్నమయ్య వేషధారణ మానస పటేల్, శ్రీ వేంకటేశ్వర స్వామి వేషధారణ సాంధీప్ వేసారు. కాగా డా శోభారాజు రచించి, స్వరపరచిన "ఎక్కడున్నావ్ ఓ కల్కి దేవా! మనసారా నిను జూడ కదలి రావా!" అంటూ ఒక ప్రత్యేక సంకీర్తన పాడారు. గౌరవ అతిథులు మాట్లాడుతూ "శ్రీ వేంకటేశ్వర స్వామియే కల్కి, ఆయన ఖడ్గమే (శ్రీ నందకమే) అన్నమయ్య అని అన్నారు. శోభా రాజు చేస్తున్న అన్నమయ్య యజ్ఞం రానున్న సమాజానికి ఎంతో మేలు చేకూరుస్తుందని" తెలిపారు. శిష్యులు, భక్తులు విచ్చేసిన ఈ అద్భుతమైన జయంతి వేడుకకు చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి, అన్నమయ్యకు హారతి అందించి పసందైన భోజన ప్రసాద వితరణ జరిగింది.

## న్యాయశాస్త్రం అనేది బాధ్యత కలిగిన ఉన్నతమైన స్థానం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేక్

జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన నరేశ్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డా. బి ఆర్ అంబేద్కర్ లా కాలేజీ విద్యార్థి పి.నరేశ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా సోమవారం ఘనంగా సత్కరించే కార్యక్రమం జరిగింది. ఎల్ఎల్ఎంలో 47 రాంక్ సాధించి జడ్జిగా ఎంపికైన సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. జి. సరోజ వివేక్ సత్కరించి ప్రసంగించారు. న్యాయశాస్త్ర అనేది ఒక బాధ్యతకలిగిన, ఉన్నతమైన స్థానం అని అన్నారు. అలాంటి న్యాయభరితమైన విలువలను కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి రమణకుమార్, కళాశాల డైరెక్టర్ వై. విష్ణుప్రియా, ప్రిన్సిపాల్ సృజన, సిబ్బంది పాల్గొన్నారు.

## 'భక్తి సంగీతం'తో భావ కాలుష్య నివారణ

**చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త:** భక్తి సంగీతం ద్వారా భావ కాలుష్య నివారణ సాధ్యమవుతుందని ప్రముఖ సంగీత విద్వాంసుడు టీవీ, ఆలిండియా రేడియో కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణామూర్తి అన్నారు. ఇందులో భాగంగా కొన్ని సంవత్సరాల నుంచి తమ సంస్థ ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి సందర్భంగా శ్రీసాయశృతి మ్యూజిక్ అకాడమి అధ్వర్యంలో సామూహిక సంకీర్తనార్చన కార్యక్రమం అకాడమి శిష్యబృందంతో కలిసి నిర్వహించారు. వేడుకల్లో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి పాల్గొన్నారు.

## చారిత్రక ఘట్టం కులగణన

తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**నాంపల్లి, మే 12 ప్రభాతవార్త :** జనాభా గణనలో కులగణన చేపట్టాలనే నిర్ణయం గొప్పది, చారిత్రాత్మక ఘట్టమని, కులగణన రాజకీయ ప్రయోజనాల కోసం కాదు రాజ్యాంగం చెప్పిన సామాజిక న్యాయం కోసం ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. అయితే కులగణన చట్టబద్ధంగా అమలయ్యేటట్లు జనగణన చట్టాన్ని తగిన సెక్షన్లతో సవరించడం తప్పని సరి కానీ ఈ అవసరానికి భిన్నంగా కొంతమంది అధికారులు చట్టాన్ని తప్పుగా అర్థంచేసుకుని కేంద్రప్రభుత్వాన్ని తప్పుద్రోవపట్టిస్తున్నారని వకుళాభరణం వాపోయారు. డెహ్లీ లాజ్ కేసు 1951 ప్రకారం చట్టంలోలేని విషయాన్ని కార్యనిర్వాహక నిబంధనల ద్వారా అమలుచేయడం చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ ఎస్టీలు రాజ్యాంగ షెడ్యూళ్లలో ఉన్నందున వారి గణన చట్టబద్ధం. కానీ బిసిలకు అలాంటి చట్టబద్ధ గుర్తింపు లేకపోవడం వల్ల చట్టసవరణ తప్పనిసరని కృష్ణమోహన్‌రావు స్పష్టం చేశారు. పుట్టస్వామి తీర్పు 2017 ప్రకారం వ్యక్తిగత గోప్యత హక్కు ఉల్లంఘనకు ఇది దారితీయొచ్చని అన్నారు. చట్టం లేకుండా కులగణన చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో జనగనణ చట్టం 1948లో కులం అనే పదాన్ని చేర్చాలని, సెక్షన్ 8ను సవరించి అధికారులకు స్పష్టతనివ్వాలని, సెక్షన్ 8ఎ ద్వారా గోపత్యత పరిరక్షణ, వినియోగ పరిమితులు చేర్చాలన్న సూచనలు చేశారు. చివరిగా సామాజిక గణాంకాలు అన్యాయాన్ని చూపించే అద్దంలా ఉండాలన్న అంబేద్కర్ వ్యాఖ్యను డా. వకుళా

# ప్రజావసరాలు పట్టని కాలనీ సంక్షేమ సంఘాలు

- పార్కులను ప్లాట్లుగా మార్చేసి అమ్మకాలు
- హైడ్రా ప్రజావాణికి 61 ఫిర్యాదులు

ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీరిస్తున్న కమిషనర్ ఎ.వి రంగనాథ్

**హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త:** పార్కులు, రహదారులు, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను కాపాడాల్సిన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులే వాటిని చెరబడుతున్నారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను వ్యాపారులకు దారాదత్తం చేయడం లేదా ప్లాట్లుగా పత్రాలు సృష్టించి అమ్మేయడం చేస్తున్నారు. బస్తీ, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులుగా చెలామణి అవుతూ ఇందుకు తెగబడుతున్నారని పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించినవిగా లేఔట్‌లలో స్పష్టంగా పేర్కొన్నా.. వాటిని ఏదో ఒకరూపంలో అమ్మేస్తున్నారంటూ పలువురు వాపోతున్నారు. కాలనీ నివాసితులకు వాటిపై హక్కు లేకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లేఅవుట్‌లో 1800 గజాల పార్కు స్థలం కబ్జా అయిందంటూ ప్రజావాణిలో ఫిర్యాదు అందింది. ఇదే కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబరు 153, 154, 155లోనూ 5 ఎకరాల వరకూ ఉన్న పార్కుస్థలాలు, రహదారులు కనిపించడంలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే 2.3 ఎకరాల వీఎన్ ఆర్ పార్కు స్థలాన్ని కూడా ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలే కాదు.. ఆఖరకు కాలనీ లేఔట్లలోని స్థలాలను కూడా వదలడం లేదంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్ రంగనాథ్ గూగుల్ మ్యాప్స్‌ద్వారా అక్కడి పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఏకంగా లే ఔటునే మాయం చేశారంటూ కూకట్‌పల్లిలోని హైదర్‌నగర్‌లోని డైమండ్ హిల్స్ కాలనీ ప్లాట్ల యజమానులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 9 ఎకరాల విస్తీర్ణంలో 70 రెసిడెన్షియల్ ప్లాట్లతో ఉన్న లే ఔట్‌ను మొత్తం చెరిపేసి.. తన ఆధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. 2024లో హైకోర్టులో తమకు అనుకూలంగా తీర్పునిచ్చినా... వారిని ఖాళీ చేయించలేకపోతున్నామని వాపోయారు. లేఔట్‌లోని రహదారులు, పార్కులు లేకుండా పోయాయని ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీలోని దేవరయాంజల్ గ్రామంలో జాతీయ రహదారితో పాటు.. ఓఆర్‌ఆర్‌ను కలుపుతూ కండ్లకోయ, దేవరయాంజల్ మధ్య ఉన్న40 అడుగుల రహదారికి అడ్డంగా ప్రహరీ నిర్మించి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారంటూ అక్కడి స్థానికులు ఫిర్యాదు చేశారు. హయత్‌నగర్ అనుమగల్‌లోని తిరుమల హౌసింగ్ కాలనీలోని 2955 గజాల జీహెచ్‌ఎంసీ పార్కును కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారు. ఈ పార్కు అభివృద్ధికి రూ. 1.20 కోట్లతో అభివృద్ధి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకున్నారు. హైకోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. హైకోర్టు కబ్జాదారులకు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చినా వదలడం లేదని పలువురు నివాసితులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి మండలం నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని తుర్కచెరువులోని ఎఫ్‌టీఎల్ ల్యాండ్‌తోపాటు.. అక్కడ ఉన్న ప్రభుత్వస్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే ఆపాలని హైడ్రాకు పిర్యాదు అందింది.

**ప్రజావాణిలో అధికారికి ప్రజల సత్కారం**

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సమస్య పరిష్కరించిన హైడ్రా అధికారిని.. అదే ప్రజావాణిలో ప్రజలు సత్కరించారు. మిఠాయి తినిపించి.. కమిషనర్ ఏవీ రంగనాథ్ చేతుల మీదుగా ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్‌ను సన్మానించారు. రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ దగ్గర మధుబన్ కాలనీకి అనుకుని ఉన్న ఇందిరా గాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో మొత్తం 800 ప్లాట్లున్నాయి. కాటేదాన్ నుంచి శ్రీరాం కాలనీకి వెళ్లే ప్రధాన 60 అడుగుల రహదారిని కలిపే 20 అడుగుల రహదారికి అడ్డంగా నిర్మించిన గోడలను ఈ నెల 6వ తేదీన హైడ్రా తొలగించింది. దీంతో ఇందిరాగాంధీ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీతో పాటు శ్రీరాంనగర్ కాలనీ వాళ్లకు దగ్గర దారి దొరికిందని అక్కడి నివాసితులు సంతోషం వ్యక్తం చేశారు. లేదంటే 4 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వచ్చేదని.. చెబుతూ ఫిర్యాదు అందిన వెంటనే సమస్య పరిష్కరించిన హైడ్రా అధికారులను నివాసితులు అభినందించారు.

# ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ

**జగద్గిరిగుట్ట, మే 12, ప్రభాతవార్త :** అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పోరాడేది కమ్యూ నిస్టు పార్టీ అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్, లెనిన్‌నగర్ శాఖల మహాసభలు శాఖ కార్య దర్శి హరినాథ్‌రావు, సాయిలు అధ్యక్షతన నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మూడు సంవత్స రాలకు ఒకసారి మహాసభలను నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా జరుగు తుందన్నారు. మహాసభలకు మూడు సంవత్సరాల నుండి నాయకత్వం చేసిన కార్యక్రమాలు సమీక్షించుకొని రాబోయే మూడు సంవత్సరాల కాలంలో పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యక్రమాలను నిర్ణయించుకొని నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవ డం జరుగుతుందని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేనప్పటికీ ఇల్లు లేని పేదలకు లక్షల ఎకరాల పంచిన చరిత్ర ఉందని ఇంతటి చరిత్ర ఈ రాష్ట్రంలో దేశంలో ఏ పార్టీకి లేదని తెలిపారు. సమావేశంలో మహిళా సమితి జిల్లా అధ్యక్షురాలు హైమావతి, పార్టీ నియోజకవర్గ కోశాధికారి సదా నంద, దక్షిణామూర్తి, శ్రీనివాస్, లక్ష్మి, కమలమ్మ, వీరస్వామి, రామ్‌రెడ్డి, జంబు, మోహన్, సంపత్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. బీరప్ప నగర్ శాఖ కార్యదర్శిగా శ్రీనివాస్‌చారి, సహాయ కార్యదర్శులుగా దక్షిణామూర్తి, శీను లెనిన్‌నగర్ శాఖ కార్యదర్శిగా ఎండి యూసుఫ్, సహాయ కార్యదర్శి గా సంపత్‌లను ఎన్నుకోవడం జరిగింది.

# నగరంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

- వడుగాలులు తీవ్రతరం
- విలవిలలాడుతున్న జనం
- ఆసుపత్రులలో పెరుగుతున్న డయేరియా, డిహైడ్రేషన్ కేసులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** నగరంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడంతో వడగాలులు తీవ్రమయ్యాయి. వేసవి తీవ్రతను తట్టుకోలేక విలవిలాడుతున్నారు. దీంతో పలు ఆసుపత్రులలో డయేరియా, డీహైడ్రేషన్ కేసులు పెరుగుతున్నాయి. వేసవిలో వడగాలులు తీవ్రంగా వీస్తుండడంతో పిల్లలు జ్వరం బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కండ్లు మండడం, తలనొప్పి, తల తిరగడం, మూత్రంలో మంట వంటి లక్షణాలు కనిపిస్తాయి. వాంతులు, విరేచనాలు వచ్చినప్పుడు పిల్లలను చల్లని ప్రదేశాల్లో ఉంచేలని వైద్యులు సలహా ఇస్తున్నారు. కొబ్బరి నీరు లేదా ఒఆర్ఎస్ వంటివి ఇవ్వాలని చెబుతున్నారు. వేసవి కాలంలో నీళ్లు ఎక్కువగా తాగుతూ నీడపట్టున ఉంటే మంచిదని ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రాజారామ్ సూచిస్తున్నారు.

**మండే ఎండల్లో... ముందే జాగ్రత్త పడదాం**

ఈ సంవత్సరం వేసవి ప్రారంభంలోనే భానుడి భగ భగతో ఎండలు మండిపోతున్నాయి. ఎంత ఎండలు ఉన్నప్పటికీ నగర వీధులు వాహనదారులతో కిట కిటలాడుతూనే ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మే రెండవ వారంలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకోవటంతో ప్రజలు ప్రధానంగా ఉద్యోగ, వ్యాపార నిమిత్త బయట తిరగక తప్పని నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే ఎండల ధాటికి తట్టుకోలేక ఇద్దరు నగర వాసులు మృత్యువాత పడ్డారంటే ఎండలు ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇటువంటి పరిస్థితులలో ఎండల నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎండ వేడికి శరీరంలో నీటి శాతం తగ్గటం వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. ఈ వడదెబ్బ వల్ల వాంతులు, విరోచనాలు, కళ్లు తిరగటం వంటి సమస్యలతో పాటు ఒక్కోసారి ప్రాణాపాయం కూడా కలిగే ప్రమాదం ఉంది. అందుకే ఈ వడదెబ్బ తగలకుండా ఉండాలంటే శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజుకు ఐదారు లీటర్ల నీటిని తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు ఎండ తీవ్రంగా ఉండే సమయం ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు తప్పని సరి అయితే తప్ప బయటకు వెళ్లకూడదు. వేసవిలో బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తలకు క్యాప్ పెట్టుకోవటమే కాకుండా గొడుగు వెంట ఉంచుకోవటం ఉత్తమం. వదులైన లేత రంగుల కాటన్ దుస్తులు శరీరం మొత్తం కవర్ చేసే విధంగా ధరించటం వల్ల ఎండ తీవ్రత శరీరంపై తక్కువగా పడుతుంది. వేసవిలో వేడికి తాళలేక బయట నుండి వచ్చిన వెంటనే ఫ్రిజ్‌లో నీటిని తాగటం, కూల్‌డ్రింక్స్ తాగటం అత్యంత ప్రమాదకరం. ఎండలో బయటకు వెళ్లి వచ్చిన కాసేపు ఫ్యాన్ గాలికి శరీరం చల్లబడేవిధంగా చూసుకుని, ఆతర్వాత కుండలో నీటిని తీసుకోవటం మంచిది. ఎండలో నుండి రాగానే ఏసీ వేసుకుని, ఏసీలో ఉండటం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు వైద్యులు.

-సాధ్యమైనంత వరకు కొబ్బరి బోండాలు, నిమ్మకాయ నీరు, మజ్జిగ, పండ్ల రసాలు వంటి పానీయాలు తీసుకోవటం మంచిది. ఐస్‌క్రీంలకు, కూల్ డ్రింక్స్‌కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

-శరీరంలో నీటి శాతాన్ని పెంచే కీరదోస ముక్కలు, పుచ్చకాయ ముక్కలు తీసుకోవటం మంచిది.

-ఉదయాన్నే నూనెలు వేసి చేసే అల్పాహారం కన్నా ఇడ్లీ, రాగిజావ, ఓట్స్, మజ్జిగన్నం వంటి ఆహార పదార్థాలు తీసుకోవటం వల్ల ఎండలో తిరిగినా అలసట లేకుండా ఉంటుంది.

-నీరసంగా అనిపిస్తే జీలకర్ర దోరగా వేయించి, పొడిచేసి, అరస్పూన్ పొడిని ఒక గ్లాస్ నిమ్మరసంలో కలిపి ఉప్పు, పంచదార వేసుకుని తాగితే శరీరానికి కావల్సిన శక్తి సమకూరుతుంది.

-ఉడికించిన పచ్చి మామిడికాయ రసంలో ఉప్పు, జీలకర్ర కలిపి తాగుతూ ఉంటే వడదెబ్బ తగలకుండా ఉంటుంది.

**వడదెబ్బ తగిలితే తీసుకోవల్సిన జాగ్రత్తలు..**

-ఎవరైనా వడదెబ్బ బారిన పడితే మంచినీటిలో నిమ్మరసం, చిటికెడు ఉప్పు కలిపి తాగించాలి. వడదెబ్బ తగిలిన వారి ముఖం మీద, ఒంటి మీద నీటిని చల్లుతూ ఉండాలి.

-నీరుల్లిపాయ రసం రెండు కణతలకు, ఛాతీమీద రాస్తే వడదెబ్బ నుండి ఉపశమనం కలుగుతుంది.

-లేత తాటిముంజలను పంచదారతో కలిపి తినిపించటం వల్ల వడదెబ్బ నుండి బయట పడవచ్చు.

-వేడి వేడి పలుచని గంజిలో ఉప్పు వేసి తాగించాలి.

-ఈ వేసవిలో ఎండలను నిర్లక్ష్యం చేస్తే వాటి ప్రభావం రక్తకణాలు కుంచించుకుపోయి, కిడ్నీలు, లివర్ దెబ్బ తినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి వైద్య నిపుణులు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తూ వడదెబ్బ తగలకుండా, ఎండల నుండి మనల్ని మనం రక్షించుకుందాం.

తుమ్మలకు వినతిపత్రం ఇస్తున్న ఐఎన్‌టియుసి నాయకులు

### దడువాయిలను స్కిల్డ్ వర్కర్స్‌గా గుర్తించి

# కనీస వేతనాలు చెల్లించండి

**మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు ఐఎన్‌టియుసి వినతి**

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న దడువాయిలను స్కిల్డ్ వర్కర్స్‌గా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ దడువాయి హమాలి యూనియన్(ఐఎన్‌టియుసి) ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దడువాయి హమాలి యూనియన్ గౌరవ సలహాదారు ఎరగాని నాగన్నగౌడ్ నేతృత్వంలో, యూనియన్ అధ్యక్షులు సరసాని సురేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎన్ రవికుమార్ కోశాధికారి బి వీరన్న తదితరులు సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కు వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ మార్కెట్లలో రైతు తెచ్చిన ఉత్పత్తులకు తూకాలు వేసి, ప్రభుత్వానికి రోజువారీ లెక్కలు తెలుపుతున్న దడువాయి హమాలి కార్మికులకు సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం కనీస వేతనాలు మార్కెట్ కమిటీ ద్వారా చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఎక్స్ గ్రేసియా 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు అందజేయాలని అలాగే ప్రస్తుతం పని చేస్తున్న దడువాయిలకు ఫూర్తి స్థాయి పని కల్పించాలని వారు మంత్రిని కోరగా అయన సానుకూలంగా స్పందించి ఆర్థికపరమైన భారం లేని అంశాలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### ఖైరతాబాద్ ఆర్టీవో ఆఫీసులో హీరో నాగార్జున సందడి

**డ్రైవింగ్ లైసెన్స్ కోసం..భారీగా అభిమానుల రాక**

ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకుంటున్న సీనీ నటుడు నాగార్జున

**హైదరాబాద్, మే 12 ప్రభాతవార్త :** టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగియడంతో రెన్యువల్ చేసుకునేందుకు సోమవారం ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. అధికారులు సూచించిన సంబంధిత పత్రాలను సమర్పించడంతోపాటు తన ఫొటోను, బయోమెట్రిక్‌ను ఇచ్చాడు. రెన్యువల్ కోసం కావాల్సిన సంబంధిత ప్రాసెస్‌ను పూర్తిచేశాడు. నాగార్జున రాకతో ఆఫీసులో సందడి నెలకొంది. అతడిని చూసేందుకు అభిమానులు తరలివచ్చారు. బందోబస్తు నడుమ అతడిని ఇంటికి పంపించారు పోలీసులు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాగార్జున ప్రస్తుతం కుబేర సినిమాలో బిజీగా ఉన్నారు. జూన్‌లో ఈ సినిమా రాబోతోంది.

### జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన రామ్మోహన్‌కు ఘన సన్మానం

**నాలుగు పసిడి పతకాలు సాధించిన రామ్మోహన్‌రావ్**

**నార్సింగి, మే 12 ప్రభాతవార్త :** కేరళలో పాన్ ఇండియా మాస్టర్స్ ఆధ్వర్యంలో జరిగిన నాలుగో జాతీయ వేయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్-2025లో మణికొండకు చెందిన రామ్మోహన్‌రావ్ ఏకంగా నాలుగు బంగారు పతకాలు సాధించి నిర్వాహకుల చేత శభాష్ అనిపించుకున్నారు. సోమవారం మణికొండ బాల్ బాట్మింటన్ అసోసియేషన్ ప్రతినిధుంతా కలిసి రామ్మోహన్‌రావ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన సలహదారు అందె లక్ష్మణ్‌రావ్ మాట్లాడుతూ రామ్మోహన్‌రావ్ నిత్యం ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉన్నారని, ఆరు పదుల వయసులో సైతం జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాణించడమే కాకుండా, పసిడి పతకాలు సాధిస్తుండడం అభినందించదగ్గ విషయమన్నారు. యువకులు ఆయనను చూసి స్ఫూర్తి పొందాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్న విషయంను ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఆరోగ్య సంపాదన కోసం ప్రతిరోజూ గంట సమయంను కేటాయించాలని సూచించారు. అనంతరం మణికొండ, పరిగి ఆటగాళ్లు బాల్ బాట్మింటన్ ఆట ఆడారు. ఇందులో 2.సెట్లు మణికొండ, ఒక సెట్ పరిగి జట్లు సాధించడంతో మణికొండ జట్టు విజేతగా నిలిచింది. మణికొండ జట్టులో శ్రీనివాస్‌రావ్, రమేష్, రామిరెడ్డి, మాధవరెడ్డి, శ్రీకృష్ణ, సీతారామరాజు, దేవేందర్‌రెడ్డిలు పాల్గొనగా పరిగి జట్టులో శ్రీశైలం, హరిలాల్, కిస్టయ్య, శంకర్, జే.శ్రీశైలం పాల్గొన్నారు.

### జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదులను స్వీకరణ

**తార్నాక, మే 12 ప్రభాతవార్త :** సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి ఫిర్యాదులను స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం కోసం అధికారులు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

# జాతీయ జూనియర్ సెయిలింగ్‌లో తెలంగాణకు 4 స్వర్ణాలు

**మొత్తం ఆరు పతకాలతో సత్తా చాటిన రాష్ట్ర సెయిలర్లు**

పోటీల్లో గెలుపొందిన లాహిరి కొమరవెల్లి

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** జాతీయ జూనియర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ సెయిలర్స్ నాలుగు బంగారు పతకాలతోసహా ఆరు పతకాలతో సత్తాచాటారు. ముంబైలోని మార్వేలో జరిగిన ఈ టోర్నీలో హైదరాబాద్ రసూల్‌పురాలోని ఉద్భవ్ స్కూల్‌కు చెందిన లాహిరి కొమరవెల్లి అండర్ 16 సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం గెలిచింది. మొత్తం 9 రేసుల రెగెట్టాలో 4 రేసుల్లో మొదటి స్థానం, రెండు రేసుల్లో రెండో స్థానంతో 13 పాయింట్లతో 2025 జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. అదే స్కూల్‌కు చెందిన తనూజ కామేశ్వర్- శ్రవణ్ కత్రావత్‌లు జూనియర్ డబుల్ హ్యాండర్ విభాగంలో చివరి రోజు రెండు రేసులను గెలిచి నేషనల్ చాంపియన్స్ అయ్యారు. అండర్15 బాలుర విభాగంలో బన్నీ బొంగూర్ బంగారు పతకం నెగ్గగా, రిజ్వాన్ మహమ్మద్ రజతం, రవికుమార్ కాంస్యం గెలిచారు. ఒక ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన ముగ్గురు సెయిలర్లు పోడియంపైకి రావడం ఇదే తొలిసారి. ఉద్భవ్ స్కూల్‌కు చెందిన చంద్రలేఖ తట్టారి తొలిసారి కాంస్య పతకం సాధించాడు. మొత్తంగా అండర్16 సబ్ జూనియర్స్ పోడియంపైకి వచ్చిన ఆరుగురు సెయిలర్లలో ఐదుగురు తెలంగాణ క్రీడాకారులే కావడం విశేషం. ..దీనిపై హైదరాబాద్ యాచ్ క్లబ్ అధ్యక్షుడు, కోచ్ సుహీమ్ షేక్ సంతోషం వ్యక్తం చేశాడు... గత ఏడాది నుంచి మేము చేసిన ఫిట్‌నెస్, న్యూట్రిషన్, సైద్ధాంతిక శిక్షణ ఫలితాలను ఇచ్చింది.

నేషనల్స్ లో టాప్-14లో ఎనిమిది మంది మా రాష్ట్ర వాళ్లే ఉండటం మా శిక్షణ సరైన దారిలో ఉందని చూపిస్తోంది అని తెలిపాడు. జూన్ లో జరిగే లాంగ్‌కవి ఇంటర్నేషనల్ టోర్నీ కోసం ఎంపికైన సెయిలర్స్ జాబితా త్వరలో విడుదల కానుంది. తెలంగాణ నుంచి కనీసం ఏడుగురు ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ సెయిలర్స్ షిల్లాంగ్‌లో జరిగే జాతీయ ర్యాంకింగ్ రెగాట్టాలో పాల్గొని, ఆ తర్వాత హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్‌లో జరిగే మాన్‌సూన్ రెగాట్టా ట్రోఫీలోనూ బరిలో నిలవనున్నారు.

### 32వ అంతస్తు నుంచి దూకి

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

ఆత్మహత్యకు పాల్పడిన అమన్‌జైన్ ఆధార్‌కార్డు

**నార్సింగి, మే 12 ప్రభాతవార్త :** మానసిక వేదనకు గురువుతున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ 32వ అంతస్థుల పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఢిల్లీకి చెందిన అమన్‌జైన్(32) భార్యతో కలిసి రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో ఉన్న మైహోం అవతార్ అపార్టుమెంట్‌లో నివసిస్తున్నాడు. అతడి భార్య సైతం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుంది. కొంతకాలంగా అమన్‌జైన్ మనోవేదనకు గురవుతున్నాడు. ఆదివారం మైహోం అవతార్‌లోని 32వ అంతస్థు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నామని నార్సింగి పోలీసులు తెలిపారు.

### మద్యం తాగి భార్యాభర్తలపై దాడి

**కేసు నమోదు**

**బేగంపేట మే 12, ప్రభాతవార్త :** బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడమే కాకుండా భార్యాభర్తలతో పాటు మరొకరిపై దాడికి పాల్పడిన ఓ యువకుడిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ సంఘ టన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్ గా పనిచేసే విమల, భర్త లకావత్ సూర్యలు రసూల్‌పురాలోని చంద్ర బాబునగర్‌లో నివాసం ఉంటున్నారు. విమల ఆశవర్కర్‌గా పనిచేస్తుండ గా భర్త సూర్య కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన సూర్య బైకును ఇంటి పక్కనే పార్కు చేసేందుకు వెళ్లాడు. ఆ సమయంలో అక్కడ కిట్టు అనే యువ కుడు బహిరంగంగా మద్యం తాగుతూ సూర్యతో ఘర్షణ పడ్డాడు. సూర్యను తీవ్రంగా కొట్టి గాయపర్చడమే కాకుండా అడ్డువచ్చిన అతని బంధువుపైనా దాడి చేసి తీవ్రంగా కొట్టాడు. గొడవ గురించి తెల్సుకున్న విమల ఇంటినుంచి బయటకువచ్చిన సమయంలో నిందితుడు ఆమెపైనా చేయిచేసుకుని కింద పడేసి కడుపులో తీవ్రంగా కొట్టాడు. దీంతో బాధి తులు బేగంపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. వారి ఫిర్యాదు మేరకు కిట్టూపై కేసు నమోదు చేసిన బేగంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### మూడు ముక్కలాడుతున్న 16 మంది అరెస్ట్

**బేగంపేట మే 12,ప్రభాతవార్త :** బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో మూడు ముక్కలాట ఆడుతున్న 16మందిని బేగంపేట పోలీసులు పక్కా సమాచారంతో అరెస్ట్ చేసారు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట ఓల్డ్ ఆనంద్ థియేటర్ లైన్ లోని పైగా కాలనీ, విమల్ నగర్‌లోని ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా మూడు ముక్కల జూదం ఆడుతున్నట్లు బేగంపేట ఎస్సై శ్రీధర్ కు పక్కా సమాచారం అందింది. వెంటనే శ్రీధర్ తన సిబ్బందితో ఆ ఇంటిపై ఆకస్మికంగా దాడిచేసి మూడు ముక్కలాట ను నిర్వహిస్తున్న షేక్ యూసఫ్(36), నిర్వహకుడితో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 16మందిని అరెస్ట్ చేసారు. వారి వద్ద నుంచి రూ 1,91,975లు నగదు, ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన ఎస్సై ఆర్ జయచందర్ దర్యాప్తు చేస్తున్నారు.

# సికింద్రాబాద్‌లో జిహెచ్‌ఎంసి కమిషనర్ పర్యటన

**జోనల్ కమిషనర్‌తో కలిసి వివిధ అభివృద్ధి పనులను పరిశీలన**

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్ ఆర్.వి కర్ణన్, జోనల్ కమిషనర్ రవికిరణ్ తదితరులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జోన్‌లో వివిధ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధిపనులను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ పరిశీలించారు. సోమవారం జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో కలిసి తార్నాక, చిలకలగూడ, పాటిగడ్డ, రసూల్‌పుర, ప్రకాశ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి పనులను పరిశీలిం చారు. తార్నాక జంక్షన్ ఐల్యాండ్ నిర్మాణ పనుల తోపాటు గ

## ఘనంగా మల్లికార్జునస్వామి జాతర

జాతరలో బండ్లను ఊరేగిస్తున్న భక్తులు

**అల్లాదుర్గం, మే 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామ శివారులో కొలువుండి భక్తులచే నిత్యపూజలందుకుంటున్న మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం సాయంత్రం అందంగా అలంకరించిన ఎడ్లబండ్లను బ్యాండ్‌మేళాలు, డోలుచప్పుళ్ల మధ్య, శివసత్తులు నృత్యాలు చేస్తుండగా యువకుల కేరింతలు, ఈలల నడుమ గ్రామంలోని ప్రధాన వీదుల గుండా ఊరేగింపుగా మల్లికార్జున, రేణుక మాత ఆలయాల చూట్టూ గోవింద నామస్మరణతో ప్రదక్షిణలు చేశారు. ఉత్సవాలను తిలకించేందుకు గ్రామస్థులతోపాటు పరిసరగ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాలు ప్రశాంతంగా సాగేలా ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తన సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల దృశ్యం

**చౌటకూరు, మే 12, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులో కొలువున్న శ్రీరేణుక ఎల్లమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు సోమవారం అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం నిర్వహించి రంగురంగు పూలు, పట్టువస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయసమీపంలోని మంజీరా నది నుంచి గంగామాతకు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి తెప్పోత్సవం చేపట్టారు. రెండురోజులపాటు కొనసాగే జాతర ఉత్సవాలను పురస్కరించుకుని అత్తారింటికి వెళ్లిన గ్రామ ఆడపడుచులు పుట్టింటికి తమ పిల్లాపాపలతో చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది.

## టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం

**చిన్నకోడూరు, మే 12, ప్రభాతవార్త:**
చిన్నకోడూరు మండల కేంద్రంలో టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ 2025-27 సంవత్సర నూతనకార్యవర్గాన్ని గొట్టిపర్తి రంగరాజేశం, పిన్నింటి రాంరెడ్డిల సమక్షంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా రామిని మల్లేశం, అధ్యక్షులుగా కనుగుల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా రాగిరి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా పిన్నింటి అన్నమారెడ్డి, కార్యదర్శిగా గొట్టిపర్తి జానకీరాములు, కోశాధికారిగా ఎం.డి.అజీజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గసభ్యులుగా ఖాత రాజనర్సయ్య, గుడుమల్ల రవి, ఆడిట్‌కమిటీ సభ్యులుగా గొట్టిపర్తి రంగరాజేశం, రామిని రాజేశంలను ఎన్నుకున్నారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభించిన తహసీల్దార్

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

**ధూళిమిట్ట, మే 12, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రెడ్యానాయక్ తండా గ్రామ పంచాయతీలో ప్రధాన రహదారినుంచి పాఠశాలవరకు మంజూరైన సిసిరోడ్డు పనులను సోమవారం తహసీల్దార్ సింహాచలం మధుసూదన్ ప్రారంభించారు. పాఠశాలకు రోడ్డు సమస్యను ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించిన తహసీల్దార్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**-మాజీ ఎంపిటిసి స్వరూప వెంకటేశం**

**కోహెడ, మే 12, ప్రభాతవార్త:**
గతప్రభుత్వ హయాంలో చేసిన పనులకు బిల్లులు రాక వడ్డీలు కట్టలేక మాజీ ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోహెడ తాజా మాజీ ఎంపిటిసి స్వరూప, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ చేసిన పనుల బిల్లుల కోసం ఇంకా ఎంతకాలం ఆగాలని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు విడదల చేయకపోవడంతో మాజీ ప్రజాప్రతినిధులు కుటుంబాలు బజారున పడే పరిస్థితులునెలకొన్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చినచెక్కులు మార్చి టు మార్చి రెండుపర్యాయాలు అయిపోయినా చెక్ పాస్‌కావడం లేదన్నారు. చెక్‌బౌన్స్ ప్రభుత్వానికి వర్తించదని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు విడుదలచేసేలా మంత్రి పొన్నంప్రభాకర్‌గౌడ్ చొరవచూపాలన్నారు. కోహెడలో చేసిన సిసిరోడ్డు పనుల డబ్బులకు అతీగతి లేదన్నారు. ఎంపిడిఓలు మారినా బిల్లులు మాత్రం రావడం లేదన్నారు. పెండింగ్‌బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గం

**కొండపాక, మే 12, ప్రభాతవార్త:**
కొండపాక మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం దుద్దెడ ఎల్లమ్మ దేవాయం వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లగిశెట్టి నరేష్, ఉపాధ్యాక్షులుగా ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ విష్ణు, కోశాధికారిగా లక్ష్మణ్, సలహాదారులుగా జంజిరపు సంజీవ్, పంబాల సురేందర్, కార్యవర్గ సభ్యులుగా సురేష్, పరమేశ్వర్, బాల్‌రాజు, కర్ణాకర్, మోహన్, భానుప్రసాద్, ఎన్నికైనారు. ఈసందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు సంఘం అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు.

## సెట్విన్ చైర్మన్‌కు కలిసిన మిషన్ భగీరథ డిఈ

**జహీరాబాద్, మే 12, ప్రభాతవార్త:**
జహీరాబాద్ డివిజన్ మిషన్ భగీరథ డిఈగా బాధ్యలు స్వీకరించిన జి. సృజన్‌కుమార్ రాష్ట్ర సెట్విన్‌చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలబొకేను అందచేశారు. పట్టణంలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో చైర్మన్ గిరిధర్‌రెడ్డిని కలుసకున్నారు.

# బాలవిహార్ పార్క్‌ను పరిశీలించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం, మే 12, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సండే మార్కెట్ వద్ద ఉన్న బాలవిహార్ పార్క్‌లో కొనసాగుతున్న అభివృద్ధిపనులు చివరిదశలో ఉండటంతో యుబిడి శాఖ ద్వారా గ్రీనరీ అభివృద్ధికి యుబిడి మేనేజర్ మానసతో కలిసి రామచంద్రాపురండివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్థాండింగ్ కమిటీసభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ సోమవారం పరిశీలించారు. గ్రీనరీ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రతలపై అధికారులకు కార్పొరేటర్ పలు సూచనలుచేశారు. పార్క్‌లోనాటాల్సిన మొక్కలగురించి, అభివృద్ధిపనుల గురించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగంద్వారా నిర్మిస్తున్న ప్రహరీగోడపై గ్రిల్ పెట్టడానికి పలు డిజైన్‌లను పరిశీలించి ఓ డిజైన్‌ను కార్పొరేటర్ అధికారులకు సూచించారు. నెలరోజుల్లో పార్క్‌ను సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోతేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, ఏఈ దివ్యతేజ, మాజీ ఎఎంసి డైరెక్టర్ ఐలాపురం ఐలేష్, పీటర్, ఎల్పర్తి మల్లేష్, సామ్రాట్, హన్మంతు, బైకన్ నవీన్‌యాదవ్, రాజు, రవి, ఖాజా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాలవిహార్ పార్క్‌ను పరిశీలిస్తున్న కార్పోరేటర పుష్పనగేష్

చేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

**జలమండలి ఎండికి వినతిపత్రం అందజేత.. సమస్యల పరిష్కారానికి ఎండి హామీ..**

భారతీనగర్‌డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ, బిఆర్ఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి సోమవారం హైద్రాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి 2కోట్ల రూపాయల ప్రతిపాదనలు గతంలోనే అందజేశామన్నారు. రామచంద్రాపురం మెయిన్‌రోడ్డులో ఇటీవల నేషనల్ హైవేస్ రోడ్డు వెడల్పులో భాగంగా డ్రైనేజి లైన్‌ను స్టార్మ్ వాటర్ డ్రైన్‌లో కలపడంతో కాలనీలో డ్రైనేజ్ సమస్య తలెత్తిందని గుర్తు చేశారు. డ్రైనేజి సమస్యనివారణకు కోట్లరూపాయలను మంజూరు చేయాలని ఎండికి విన్నవించామన్నారు. మ్యాక్ సొసైటీ కాలనీలో పెండింగ్‌లో ఉన్న మంచినీటి బిల్లులను ఓటిస్ స్కీమ్ ఒకేసారి సెటిల్‌మెంట్ చేసి డబ్బులు కట్టినా వాటర్ బిల్లులు వస్తున్నాయని, సమస్యపరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వివరించామన్నారు. సమస్యలను విన్న ఎండి అశోక్‌రెడ్డి సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి వివరించారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అబ్దుల్ నజీమ్‌ఖాన్

**సిర్గాపూర్, మే 12, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ అబ్దుల్ నజీమ్‌ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమను పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి చేరుకున్న ధాన్యంను వెంటనే రైసుమిల్లులకు తరలించాలని కేంద్రం నిర్వాహకులకు తహసీల్దార్ సూచించారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా చూడాలని సూచించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ మదన్, సిసి సంతోష్, బుక్‌కీపర్, వివో లీడర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో సిటీ పోలీసు యాక్ట్ అమలు

**-సిపి డా॥అనురాధ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లాలో పోలీసు కమిషనరేట్ సిటీ పోలీసు యాక్ట్ ఈనెల 13 నుంచి 28 వరకు అమలులో ఉంటుందని సిపి డాక్టర్ అనురాధ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించదలు చుకుంటే ముందుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బందోబస్తు పేరిట వివిధకారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలపరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలన్నారు. అలాగే జిల్లాలో డిజెసౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయన్నారు. నిబంధనలు ఉల్లఘించి డిజె వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సిపి డాక్టర్ అనురాధ హెచ్చరించారు.

## గ్రామాల అభివృద్ధికి రోడ్లు బాగుండాలి

**-తహసీల్దార్ మధుసూదన్**

సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న తహసీల్దార్ మధుసూదన్

**ధూళిమిట్ట, మే 12, ప్రభాతవార్త:**
రోడ్లు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ప్రజలు అరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ సింహాచలం మధుసూదన్ అన్నారు. సోమవారం ధూళిమిట్ట మండలపరిధిలోని రెడ్యానాయక్ తండాల గ్రామ పంచాయతీలోని ప్రధాన రహదారి నుండి పాఠశాల వరకు మంజూరైనా సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు మంజూరి చేయించినందుకు గ్రామస్థులు తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జలహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, మే 12, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలపరిధిలోని పెద్దచింతకుంట గ్రామశివారులో నర్సాపూర్ మెదక్ జాతీయ రహదారి పక్కన వెలిసిన శ్రీజలహనుమాన్ ఆలయంలో శ్రీ జలాంజనేయస్వామికి సోమవారం ప్రత్యేకపూజలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. హనుమత్ దీక్ష గురుస్వామి, ఆలయ ధర్మకర్త పత్రాల ప్రభుగౌడ్ ఆధ్వర్యంలో శివంపేటకుచెందిన జక్కుల పావనికిషన్ కుమారులు హనుమత్‌ప్రసాద్‌వంశీకృష్ణ ఆధ్వర్యంలో జలాంజనేయస్వామికి ప్రత్యేకపూజలు చేసిన అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయానికి వచ్చిన భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## సుక్రుతాండాలో జొన్నల కొనుగోలు కేంద్రం

జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాబార్డ్ డిజిఎం కృష్ణతేజ

**నాగల్‌గిద్ద, మే 12, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని సుక్రునాయక్ తండాలో మార్ఫ్ఎడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నాబార్డ్ డిజిఎం కృష్ణతేజ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా డిజిఎం కృష్ణతేజ మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన జొన్నలను మధ్యదళారులకు అమ్ముకుని ఆగంకావద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని ఆర్థికంగా లబ్దిపొందాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు రూప్‌సింగ్, మాజీ సర్పంచ్‌లు దేవారెడ్డి, మనోహర్ పాటిల్, నాయకులు సంజయ్‌పాటిల్, హన్మరెడ్డి, కేంద్రం సిఈఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో ఘనంగా నర్సుల దినోత్సవం

**-నర్సులను సన్మానించిన డాక్టర్ అస్మా**

నర్సులను సన్మానిస్తున్న నియోజకవర్గ మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ అస్మా

**న్యాల్‌కల్, మే 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో నర్సులుగా సేవలందిస్తున్న వారిని నియోజకవర్గ మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు డాక్టర్ అస్మా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రికి చేరుకున్న రోగులకు నర్సులు అందిస్తున్న సేవలను ఈసందర్భంగా అస్మా కొనియాడారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సుజాత, కె.స్వన్న, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధానకార్యదర్శి సురేఖ, నాయకులు రేణుక, విజయ, సాయిప్రియ, ఆనంద తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణఖేడ్, మే 12, ప్రభాతవార్త:**
శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శంకర కంటి హాస్పిటల్ నానక్‌రామ్‌గుడా హైదరాబాద్, జిల్లా అంధత్వ నివారణసంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యశిబిరం తేదీ 15.5.2025 గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సత్యసాయి మందిరం సువర్ణ థియేటర్ రోడ్డు నారాయణఖేడ్‌లో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కావున ప్రజలందరూ దీనిని ఉపయోగించు కోవాల్సిందిగా వారు తెలిపారు. వివరాల కొరకు సంప్రతించవలసిన నెంబర్లు 9676171527, 9704295198 ల్యాండ్‌లైన్ 040 2345660.

## గిరిజన గురుకుల కళాశాలలో అడ్మిషన్ షురూ

**సిర్గాపూర్, మే 12, ప్రభాతవార్త:**
జిల్లాలోని తెలంగాణరాష్ట్ర గిరిజనసంక్షేమ గురుకులకళాశాలలో 2025-26విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్‌మొదటిసంవత్సంలో విద్యను అందుకునేందుకు బాలికలు ఈనెల16న ఉదయం 11గంటలకు హయత్‌నగర్‌లోని పివిటిజికళాశాలలో నిర్వహించేకౌన్సిలింగ్‌కు హాజరుకావాలని,అడ్మిషన్‌లకొరకు బదిలీధృవపత్రము,మార్కులమెమో,స్టడీ,కాండక్ట్ సర్టిఫికెట్,కుల,ఆదాయ, ఆర్ఫన్,పిహెచ్‌సి,స్పోర్ట్స్ ధృవీకరణపత్రాలు, ఆధార్‌జిరాక్స్, 3కలర్‌ఫోటోలు, 2జతలజిరాక్స్‌లతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ లిక్కి శైలజ సూచించారు.

# ఆపరేషన్ సింధూర్ ఒక మహోన్నత కార్యక్రమం

**-భారత్ జోలికొస్తే ఎంతకైనా సిద్ధం అనేలా ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు ఉన్నాయి**

**-మండల ఇన్చార్జ్ రాష్ట్ర సీనియర్ నాయకులు అందూర్ నర్సింగరావు**

**గుమ్మడిదల, మే 12, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్‌రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా రథసారథి గోదావరి అంజిరెడ్డి సూచనల మేరకు గుమ్మడిదల మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పహల్గాంలో ఉగ్రదాడిలో ప్రాణాలనుకోల్పోయిన 26మంది హిందూ కుటుంబీకుల ఐదోతనానికి ఆపరేషన్ సింధూర్ నిదర్శనంగా గుమ్మడిదల మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో ఆదివారం బిజెపినాయకులు కార్యకర్తలు భ్రమరాంబిక మల్లికార్జున బొంతపల్లి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేశ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్రమోడీతో పాటు, దేశరక్షణ కోసం ప్రాణాలనుసైతం త్యాగంచేస్తూ ఆపరేషన్ సింధూర్ లాంటి కార్యక్రమాలను విజయవంతంచేస్తున్న సైనికులకు మనోధైర్యంతోపాటు, ఆశీస్సులు అందించాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జ్ రాష్ట్ర సీనియర్ నాయకులు అందూర్ నర్సింగరావు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. తనంతరం ఆయన మాట్లాడుతూ దేశరక్షణ కోసం దీవెనలు అందించాలని కోరుతూ భారత్ జోలికొస్తే ఎంతకైనా సిద్ధం అనేలా ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు ఉన్నాయని, ముఖ్యంగా పహల్గాం దాడి జరిగిన వారంలోనే ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం నిర్వహించి, 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దేశసత్తా చాటారని మోడీ ప్రభుత్వంతోపాటు, భారత సైనికులను అభినందించారు. ముఖ్యంగా పహల్గాం దాడిలో హిందువులా ముస్లింలా అని గుర్తించి మరీ హత్యాకాండను కొనసాగించిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్ చెంపపెట్టు లాంటి ప్రతీకార కార్యక్రమాలకు కూడా భారత్ వెనుకాడబోదనే సంకేతాలు ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ప్రధాని నరేంద్రమోడీతోపాటు, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మోడీని స్ఫూర్తిగా తీసుకొని బిజెపి శ్రేణులు ప్రణాళికాబద్ధంగా పార్టీ అభివృద్ధికి, దేశ సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సైనికుల భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపుదాడి జరిపి వందలమంది ఉగ్రవాదులను హతమార్చిన త్రివిధ దళాధిపతులకు సైనికులకు వందనాలు అంటూ వారి ధైర్యసాహసాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు, మండల మాజీ ప్రధాన కార్యదర్శిలు, మహిళా కార్యకర్తలు, మాజీ నాయకులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**కోహెడ, మే 12,ప్రభాతవార్త:**
మండలపరిధిలోని వింజపల్లిలో 2004-05 పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు తమబాల్యంలోని పాఠశాల మధుర అనుభూతులను పంచుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాటిహెచ్ఎం బాలకిషన్, ఉపాధ్యాయులు మనీలా,ఫయాజోద్దీన్,దేవరాజు,మల్లేశం,జగదీశ్వరచారి, మహేందర్‌రెడ్డి,మల్లారెడ్డి,తిరుపతి,సంపత్,సురేందర్‌రెడ్డి,చంద్రయ్య,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల నూతన కమిటీ ఏర్పాటు

మండల బిజెపి నూతన కమిటీని నియమిస్తున్న మండల అధ్యక్షులు

**సిర్గాపూర్, మే 12, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షులు శంకర్‌రావు పాటిల్ మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల కమిటి ఉపాధ్యక్షులుగా జి రాములు,యం సౌందర్య, రాథోడ్ శివాజీ, శోభావతి శేరికార్, ప్రధాన కార్యదర్శులుగా జె సునీల్ పాటిల్, ఎన్ ఆంజనేయులు, కార్యదర్శులుగా యం అశోక్, విఠల్‌సాగర్, పండరి గౌడ్, ఇ భీమైహ, కోశాధికారిగా కె లక్ష్మణ్, సభ్యులుగా 34 మందిని నియమిస్తూ మండల పూర్తి స్థాయి కమిటిని నియమించారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఇసి సభ్యులు అరుణ్‌రాజ్ శేరికార్, మాజీ మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, సునీల్‌పాటిల్, శివాజి రాథోడ్, బిక్షపతి, బలరాం, నాయక్, నర్సింగ్‌రావు, సూర్యకాంత్ పాటిల్, ఎం అశోక్, విఠల్ సాగర్, సుభాష్‌సాగర్, పండరి గౌడ్, అంజన్నలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

**సిర్గాపూర్, మే 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నల్లవాగు సాంఘీక గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య కొనసాగింది. 1997-98 విద్యాసంవత్సంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆయారంగాల్లో స్థిరపడ్డవారు ఒకచోట కలుసుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. నాడు తమతోకలిసి చదువుకుని అనంతలోకాలకు చేరుకున్న ముగ్గురువిద్యార్థులకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో గురుకులం వైస్ ప్రిన్సిపాల్ విఠల్, మోహన్, రమేష్, కిష్టయ్యలు పాల్గొన్నారు.

## శేరికర్‌ను పరామర్శించిన మాజీ ఎంపి

**సిర్గాపూర్, మే 12, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర ఈసి సభ్యులు అరుణ్‌రాజ్ శేరికర్‌ను మాజీ ఎంపి బిబి పాటిల్ సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అరుణ్‌రాజ్‌ను మాజీ ఎంపి అడిగి తెలుసుకున్నారు. అరుణ్‌రాజ్ శేరికర్‌పై జరిగిన రాజకీయ దాడిని మాజీ ఎంపి బిబి పాటిల్ ఖండించారు. మాజీ ఎంపితోపాటు పార్టీ పట్టణఅధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, నాగల్‌గిద్ద మండల అధ్యక్షులు రాజశేఖర్‌పాటిల్, బిజెవైఎం కన్వీనర్ పట్నం మాణిక్యం, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో 4గురికి గాయాలు

**చౌటకూరు, మే 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలో ఆదివారం రాత్రి, సోమవారం తెల్లవారు జామున వేరువేరు చోట్ల జరిగిన రోడ్డుప్రమాదాల్లో నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ కథనంప్రకారం పూర్తివివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాకు ఎందిన భార్యాభర్తలు జదావత్ కిషన్, సావిత్రిబాయిలు సోమవారంతెల్లవారుజామున టివిఎస్ ఎక్సల్‌పై కూరగాయలు విక్రయించేందుకు సంగారెడ్డిపట్టణానికి వెళుతున్న క్రమంలో చౌటకూరు వద్ద సంగారెడ్డి-నాందేడ్, అకోల్ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ సర్వీసు రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యంకుప్పను ఢీకొన్నారు. ప్రమాదంలో భార్యాభర్తలు బలమైన గాయాలకు గురయ్యారు. ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుసుకున్న ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమచికిత్సలు అందచేసి మెరుగైనచికిత్స కొరకు జిల్లాకేంద్రమైన సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**తాడ్దాన్‌పల్లి శివారులోని టోల్ ప్లాజా వద్ద...**
ఆదివారం అర్థరాత్రి తాడ్దానిపల్లి గ్రామశివారులోని టోల్‌ప్లాజా వద్ద జరిగిన ప్రమాదంలో ఇరువురు గాయాలకు గురయ్యారు. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామానిక